# ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

- నిరుపేద వైశ్యులకు అన్నింటా సహాయ సహకారాలు అందిస్తాం
- లక్ష రూపాయల వరకు ఉచితంగా గ్రూప్ ఇన్సూరెన్స్
- జిల్లాలో ఆర్యవైశ్య భవనం నిర్మాణానికి కృషి
- ప్రతిభ గల విద్యార్థులకు మహాసభ ఆధ్వర్యంలో స్కాలర్షిప్పులు
- ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు ధారా రమేష్
- ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం విజయవంతం
- జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు




**ఇల్లందు, సెప్టెంబర్29(కెరటం ప్రతినిధి)**

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి, నిరుపేద వైశ్యులకు మహాసభ ఆధ్వర్యంలో అన్నింటా సహాయ సహకారాలు అందిస్తామని, లక్ష రూపాయల వరకు ఉచితంగా గ్రూప్ ఇన్సూరెన్స్ ఇవ్వడం జరిగిందని, త్వరలోనే జిల్లాలో ఆర్యవైశ్య భవనం నిర్మాణానికి కృషి చేస్తున్నామని, ప్రతిభ గల విద్యార్థులకు ఉన్నత చదువుల నిమిత్తం మహాసభ ఆధ్వర్యంలో స్కాలర్షిప్పులు ఇవ్వడం జరుగుతుందని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు ధారా రమేష్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశానికి జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో నిరుపేద ఆర్యవైశ్యులకు, పేద విద్యార్థులకు సేవా కార్యక్రమాలు అందే విధంగా మొదటి ప్రాధాన్యత తెలిపారు. సమాజంలో ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదిగే విధంగా కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు ధారా రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ధారా రమేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికై మూడు నెలలు గడుస్తుందని అందులో భాగంగా జిల్లా, అన్ని మండలాలలో పేద ఆర్యవైశ్యులకు, ఇతర వర్గాల వారికి ఎన్నో సేవా కార్యక్రమాలను చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా పేద ఆర్యవైశ్యులకు గ్రూప్ ఇన్సూరెన్స్ ద్వారా వారికి లక్ష రూపాయల వరకు ఇన్సూరెన్స్ ఉచితంగా చేయించడం జరిగిందన్నారు. జిల్లాలో ఆర్యవైశ్య భవనం నిర్మాణం కొరకు కృషి చేస్తామన్నారు. పేద ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందించేందుకు జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఎప్పుడు కూడా అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రతిభగల విద్యార్థులకు ఉన్నత చదువు కొరకు మహాసభ ఆధ్వర్యంలో స్కాలర్షిప్పులు ఇస్తామన్నారు. భవిష్యత్తులో ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు ఎవరైనా రాజకీయాలలోకి వస్తే వారి ఎదుగుదలకు అండగా నిలుస్తామన్నారు. ఆర్యవైశ్య యువత చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని కోరారు. ఆర్యవైశ్య కుటుంబ సభ్యులందరూ ఐక్యంగా ఉంటూ సమాజంలో మంచి, మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అనంతరం రెండో కార్యవర్గ సమావేశం దమ్మపేటలో పెట్టాలని సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, మండల అధ్యక్షులు పసుమర్తి రామభద్రం కోరగా, హర్షధ్వానాల నడుమ అందుకు ప్రతి ఒక్కరూ అంగీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి తాత శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు దోసపాటి వెంకటేశ్వర్లు, పెండ్యాల విజయభాస్కరరావు, జిల్లా మహిళా మండలి అధ్యక్షురాలు చిత్తులూరి ఉమ, సెక్రెటరీ దారా సుభాషిణి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శిరీష, గౌరవ అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి, ఇల్లందు మండల, పట్టణ యువజన, మహిళ సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అను, పుల్లూరు జ్యోతి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర, ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు కండె రమేష్, గౌరిశెట్టి పురుషోత్తం, తల్లాడ సాయి, బసవయ్య, గోరంట్ల విజయ్,యెలుగూరి మధుబాబు, సైఫా రాజశేఖర్, గందె సురేష్, ఓరుగంటి పవన్, మెడ రాకేష్, గౌరిశెట్టి నగేష్, పసుమర్తి వాసు, కటకం బాలకృష్ణ, తాటిపల్లి సుబ్బారావు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# జయరాజు నూరేళ్లు చల్లగా ఉండాలి

## డాక్టర్ రమేష్ బాబు

**కొత్తగూడెం, సెప్టెంబర్29(కెరటం ప్రతినిధి)**

మనకు అందనంత స్థాయిలో, విభిన్న రంగాల్లో తన ప్రతిభని కనబరుస్తూ.. సామాజిక, సాహిత్య, రంగాల్లో ఎన్నో అద్భుత ఆవిష్కరణలు చేస్తున్న జయరాజును, ఆ ప్రకృతి నిండు నూరేళ్లు కాపాడుతుందని బాలోత్సవ్ జాతీయ కన్వీనర్ డాక్టర్. వాసిరెడ్డి రమేష్ బాబు అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై, స్థానిక ప్రకృతి ఆశ్రమంలో చికిత్స పొంది, తిరిగి వెళుతున్న సందర్భంగా ఆదివారం, బస్టాండ్ సమీపంలో గల ప్రకృతి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సామాజిక, సంస్కృతిక అంశాలతో పాటు బుద్ధిజంను, ప్రకృతి ప్రేమను సమాజంలోని కిందిస్థాయి వరకు అర్థమయ్యేలా, పాటలు రాస్తూ, పాడుతూ సాధారణ ప్రజల మనసులను దోచుకున్న ప్రకృతి కవి జయరాజు అని అన్నారు. అలాంటివారికి, ఎలాంటి అనారోగ్యం వచ్చినా ప్రకృతి వారిని కాపాడుతుందని ఆయన తెలిపారు. అనంతరం




స్థానిక ప్రకృతి ఆశ్రమం వ్యవస్థాపకులు, ప్రకృతి కవి, ప్రజా గాయకులు జయరాజు మాట్లాడుతూ.. ప్రకృతికి మనం సహకరిస్తే, ప్రకృతి మనల్ని కాపాడుతుందని అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన తనకు, కొత్తగూడెంలో ప్రకృతి ఆశ్రమంలో హెచ్.ఆర్. సుగుణారావు ప్రకృతి వైద్యం అందించాడని అన్నారు. ఈ సందర్భంగా ఆయన్ను అభినందించారు. కొత్తగూడెంలో తనకున్న మిత్రులు చూపిన ఆత్మీయత, అనురాగాలను జీవితాంతం గుర్తుంచుకుంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. డా. బత్తుల కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన 'ఆత్మీయ సమ్మేళనం' లో ప్రకృతి ఆశ్రమం సభ్యులు మొక్కల వెంకటయ్య, డాక్టర్ కనకరాజు, సీనియర్ న్యాయవాదులు పురుషోత్తమరావు, రమేష్ కుమార్ మక్కడ్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, సుగుణారావు, కొచ్చర్ల కమలారాని, ఏజిఎం. గోనె శ్రీకాంత్, ముస్తఫా, ఆనంద్, మాజీ జడ్పిటిసి వసంతక్క, జె.బాలశౌరి, యర్రా కామేష్, నాగ సీతారాములు, సింగ్ ఉపేందర్, మారపాక రమేష్, గాయకులు వెంకట ముత్యం, తుంపురి శివ, మాజీ ఎంపిటిసి శిరీష, సాగర్, మంగ తాయి, శోభారాణి, లక్ష్మి, మొక్కల రాజశేఖర్, డా. వెంకట్, వేముల శ్రీను తదితరులు పాల్గొన్నారు. కే హెచ్ ప్రసాద్ వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా జయరాజు దంపతులను ప్రకృతి ఆశ్రమం సభ్యులు ఘనంగా సత్కరించి, సన్మానించి, అభినందనలు తెలియజేశారు. మొక్కలను అందించారు.






## జోనల్ స్థాయి క్రీడా పోటీలలో వాణి వివేకనంద విద్యార్థుల ప్రతిభ

**వైరా, సెప్టెంబర్29(కెరటం ప్రతినిధి)**

జోనల్ స్థాయి క్రీడా పోటీలలో వాణి వివేకానంద విద్యాలయం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు ఈనెల 24 25వ తేదీన నాలుగు మండలాల( తల్లాడ ,ఏన్కూర్, వైరా, కొనిజర్ల) జోనల్ స్థాయి పోటీలు తల్లాడ మండల పరిధిలోని పినపాక డాన్ బాస్కో పాఠశాలలో నిర్వహించారు ఈ క్రీడా పోటీలలో వాణి వివేకానంద విద్యార్థులు బండారు మహేంద్ర, పలగాని కారుణ్య, తాత సత్యసాయి, వంశీకృష్ణ జోనల్ స్థాయి అథ్లెటిక్స్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుపొందారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరావు, ప్రిన్సిపాల్ వాణి మాట్లాడుతూ తమ విద్యాలయంలో చదువుకున్న విద్యార్థులు చదువుతోపాటు అన్ని పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని ఈ మధ్యకాలంలో జరిగిన పదవ తరగతి ఫలితాల్లో నియోజకవర్గ స్థాయిలో తమ పాఠశాలలో ఇద్దరికీ 10/10 జిపిఏ రావడం, నియోజకవర్గ స్థాయి క్విజ్ కాంపిటీషన్లో కూడా మా పాఠశాలకే మొదటి బహుమతి రావడం, క్రీడా పోటీలలో కూడా మా పాఠశాలకి ఉత్తమ బహుమతులు రావడం మాకు ఎంతో గర్వకారణం అని, ఇలా మా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మరింత ఉన్నత స్థాయిలోకి వస్తారని ఆశిస్తూ ఉన్నామని వారు తెలిపారు. బహుమతులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.